పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




సంపుటి : 01 | సంచిక : 206 | వరంగల్ | బుధవారం, 06 మే 2026 | పేజీలు : 02

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

పాలకుర్తి వాణి, బచ్చన్నపేట : ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యానపంటల సాగును ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదల దిశగా బచ్చన్నపేట మండలం శ్రీనివాస్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఆయిల్ పామ్ తోటల పెంపకం పై రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ, వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానుక శివరాజ్ యాదవ్, జనగామ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కదకంచి బలమని , బచన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగ రావు , చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నల్లనగుల శ్వేత , చేర్యాల ATMA కమిటీ ఛైర్మన్ తిరుపతి , రాష్ట్ర కిషన్ సెల్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ స్థానిక సర్పంచులు, జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయిల్ ఫెడ్ సంస్థ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





## తమిళనాడు సీఎం విజయ్.!

### డిప్యూటీ సీఎం త్రిష.?

పాలకుర్తి వాణి, చెన్నై : తమిళనాడు ఎన్నికల్లో నటుడు విజయ్ తొలిసారి పోటీ చేసి సంచలనం సృష్టించారు.అధికార డీఎంకే,ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలకు గట్టి పోటీ ఇచ్చి చుక్కలు చూపించారు.ఈ నేపథ్యంలో విజయ్ గెలుపుతో నటి త్రిష కూడా రాజకీయాల్లోకి ప్రవేశించి డిప్యూటీ సీఎం అయ్యే అవకాశం ఉందని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.విజయ్ పోటీ చేసిన రెండు స్థానాల్లో గెలిస్తే,ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి వస్తుందని,ఆ స్థానం నుంచి త్రిష పోటీ చేసి గెలిచి డిప్యూటీ సీఎం అవుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.





## మోడీ సభను విజయవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఈనెల 10వ తేదీ న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాక సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా కొన్ని వేల కోట్ల నిధులను మంజూరు చేసి తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా కాన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, ఉపసర్పంచ్ ఈర్ల రాజు, మండల ఉపాధ్యక్షుడు మామిండ్ల వెంకన్న,గిరిజన మోర్చ అధ్యక్షుడు లకావత్ రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్‌కి ఫోన్ చేసి పరామర్శించిన కేటీఆర్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేసి పరామర్శించారు. సీనియర్ నాయకులు సత్యనారాయణ మరణించడం చాలా బాధాకరం,అని అన్నారు. పసునూరి నవీన్ కి ఫోన్ చేసి ఎలా జరిగింది,నాన్న, వయసు ఎంత తమ్మీ, రాలేక పోయాను తమ్మీ,ఆధైర్య పడొద్దు, ధైర్యంగా ఉండు వీలు చూసుకుని మీ ఇంటికి వస్తా తమ్మీ,అని ఫోన్ లో పరమర్శించారు.

# దుర్గమ్మ ను దర్శించుకున్న ఝాన్సీరెడ్డి



పాలకుర్తి వాణి, రాయపర్తి : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం,రాయపర్తి మండలం,పాన్య నాయక్ తండ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ పండుగ వేడుకలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని,గ్రామంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ చాలా ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఎం, సిపిఐ జండా గద్దెని కూల్చిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం,దర్దపల్లి గ్రామంలో సిపిఎం,సిపిఐ జెండా గద్దెను కూల్చి,కాల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలం,దర్దపల్లి గ్రామంలో సిపిఎం,సిపిఐ నాయకులు జండా గద్దెను కూల్చిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం ,ముస్కు ఇంద్రారెడ్డి, ఏదునూరి మదార్, సిపిఐ నాయకులు వేల్పుల యాక లక్ష్మి లు పాల్గొని మాట్లాడుతూ పార్టీ జెండా గద్దెలను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కుమారస్వామి, వేల్పుల సోమన్న, ఎండి మై బెల్లి, బొచ్చు కేతమ్మ, జిట్టబోయిన లచ్చమ్మ, బెల్లి కొమరయ్య, వేల్పుల నికిత, మామిళ్ల బాలయ్య, మామిళ్ల వెంకన్న, రేగుల కృష్ణ, దుంపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745

